## క్లుప్తంగా

### వైద్యానికి ఆర్థికసాయం



గీసుకొండ : మండలంలోని కొనాయమాకులకు చెందిన మహ్మద్ నజీమా బేగం అనే పేద మహిళ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతుండగా వైద్యం కోసం ఆమెకు ఉబుంటు టీమ్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధి కర్ణకంటి రామ్మూర్తి, స్థానిక శివాలయ కమిటీ చైర్మన్ చాడ సంజీవరెడ్డి శుక్రవారం రూ.8 వేల సాయం అందజేశారు. అనంతరం రామ్మూర్తి, సంజీవరెడ్డి మాట్లాడారు. ఉబుంటు టీమ్ ఆధ్వర్యంలో పేదలకు సేవలు అందిస్తున్నట్టు తెలిపారు.

### డప్పుల అందజేత



గీసుకొండ : మండలంలోని ఊకల్ హవేలీకి చెందిన నేతాజీ సర్వీస్ టీమ్ అధ్యక్షుడు మొగసాని శంకర్ అతడి తండ్రి సాంబయ్య జ్ఞాపకార్థం కుల పెద్దలు దక్క రాజమొగిలి, దక్క సాంబయ్య సమక్షంలో డప్పు కళాకారులకు శుక్రవారం 16 డప్పులు అందజేశారు. అనంతరం శంకర్ మాట్లాడారు. దసరా పండుగను పురస్కరించుకుని తన తండ్రి జ్ఞాపకార్థం కళాకారులకు తన సొంత డబ్బుతో డప్పులు కొనుగోలు చేసిన అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేతినేని రాజయ్య, మొగసాని వీరస్వామి, వీరారావు, బోనాల అశోక్, మండల సదానందం, కొత్తగట్టు కోటేశ్వర్, రాజు, మంచాల మల్లికాంబ, నకినబోయిన నాగరాజు, సుభాష్, సుధాకర్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

### 17న ఓంకార్ వర్ధంతి సభ



గీసుకొండ : ఈనెల 17న ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సభ నిర్వహిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి తెలిపారు. సభకు సంబంధించిన కరపత్రాలను మండలంలోని మచ్చాపూర్‌లోని ఓంకార్ స్తూపం వద్ద కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం కుమారస్వామి మాట్లాడారు. స్తూపం వద్ద సభ నిర్వహిస్తామని తెలిపారు. సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను, ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కంకనాల మల్లికార్జున్‌రావు, బుచ్చయ్య, సోమిరెడ్డి, రవీందర్, గూడ సురేశ్, సాయిరాం, మల్లయ్య, పులిచేరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### 15న దళిత మహాగర్జన సభ



నర్సంపేట : వరంగల్‌లో ఈనెల 15న నిర్వహించనున్న దళిత మహాగర్జన సభ వాల్‌పోస్టర్లను టీడీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బెట శ్రీనివాస్ పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రూ.100 కోట్ల చొప్పున కేటాయిస్తూ ప్రత్యేక మాదిగ కార్పొరేషన్, ప్రత్యేక మాల కార్పొరేషన్, ప్రత్యేక ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు, ఎలీషా, రాజు, కుక్కమూడి అశోక్, అంజపల్లి రాజు, జన్ను సాంబయ్య, గజ్జి రఘుపతి, మాతంగి సురేశ్, దంతాలపల్లి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

### 'సస్పెన్షన్ సరికాదు'



నల్లబెల్లి : కాంగ్రెస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయడం సరికాదని మేడిపల్లి రాజు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను పార్టీ బలోపేతానికి కృషి చేసినట్టు తెలిపారు. తన వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయడం తగదని చెప్పారు. తాను అక్రమాలకు పాల్పడలేదని వాపోయారు. సస్పెన్షన్‌ను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానన్నారు. సమావేశంలో నాయకులు వైనాల మధు, కొయ్యల వీరన్న, మేడిపల్లి ఐలయ్య, పాడేటి కిరణ్, చుక్క సాంబయ్య, గాదగోని శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### 14న పురస్కారాలు

వరంగల్ చౌరస్తా : ఈనెల 14న కొత్తవాడ పద్మశాలి భవనంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పద్మశాలి ప్రతిభ, పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు పోపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండు కామేశ్వర్, పాము శ్రీనివాస్ తెలిపారు. మేయర్ గుండు సుధారాణితో కలిసి పురస్కారాల కరపత్రాలను పద్మశాలి సంఘం నాయకులు శుక్రవారం విడుదల చేశారు.

నర్సంపేట : దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న రవీందర్‌రావు



నెక్కొండ : చండీహోమంలో పాల్గొన్న భక్తులు



# ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

నర్సంపేట : పట్టణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వల్లబ్‌నగర్‌లోని మండపంలో దుర్గామాత అమ్మవారి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావుతోపాటు దాతలు నాళం విజయ్‌కుమార్, రవికిషన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పోచమ్మతల్లి మహిళా ఉత్సవ కమిటీ బాధ్యులు పూజలో పాల్గొనగా వేద పండితుడు నిశాంత్‌శర్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజు కుల పెద్దలు వరంగల్ రోడ్డులోని పెదమ్మ ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరాలయంలో చండీహోమం నిర్వహించారు. అర్చకుడు బీవీఎస్.శాస్త్రీ ఆధ్వర్యంలో వేదమంత్రోత్సరణల మధ్య చండీహోమాన్ని కనుల పండువగా చేపట్టగా భక్తులు మొక్కులు చెల్లించారు.

దుగ్గొండి : మండలంలో అమ్మవారు మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. నాచినపల్లి రామాలయం, విశ్వకర్మ వీధి, మల్లంపల్లిలోని బొడ్రాయి సెంటర్, దుగ్గొండి బస్టాండ్ సెంటర్, తొగర్రాయి బొడ్రాయి సెంటర్‌ల్లోని మండపాల వద్ద పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు.



దుగ్గొండి : దుర్గామాతకు పూజ చేస్తున్న భక్తులు



సంగెం : వెంకటాపూర్‌లో..

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట, ఖానాపురం, కొత్తూరు, అశోక్‌నగర్, తదితర గ్రామాల్లో పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. బుధరావుపేటలో ఎస్సై రఘుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మోడెం ఎల్లగౌడ్‌లు ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు.



ఖానాపురం : అన్నదానం చేస్తున్న హరిబాబు

సంగెం : మండలంలోని వెంకటాపూర్‌లోని దుర్గామాత మండపంలో హోమం, కుంకుమ పూజలు నిర్వహించారు. కాట్రపల్లిలోని శ్రీరామలింగేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద మహాఅన్నదానం నిర్వహించారు.

# అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు



నల్లబెల్లి : మాట్లాడుతున్న సీఐ సాయిరమణ

నల్లబెల్లి : దసరా ఉత్సవాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని నర్సంపేట రూరల్ సీఐ సాయిరమణ, తహసీల్దార్ కృష్ణ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన గ్రామాభివృద్ధి కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాజకీయకాలకు అతీతంగా దసరా ఉత్సవాలు నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. రాజకీయ పార్టీల నాయకులు చట్టాన్ని అతిక్రమించొద్దని కోరారు., శాంతియుత వాతావరణంలో పండుగ జరిగేలా సహకరించాలని సూచించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య వైరుధ్యం బహిర్గతం కావడం బాధాకరమన్నారు. రాజకీయ పార్టీలు సంయమనం పాటించాలని కోరారు. సమావేశంలో కమిటీ చైర్మన్ నాగెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొడిగె సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**జంతుబలి నిషేధం**

సంగెం : దసరా పండుగ సందర్భంగా జంతువులను బలి ఇవ్వడాన్ని ప్రభుత్వ నిషేధించిందని ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపొద్దన్నారు. జంతువులను బలి ఇచ్చినా, గొడవలు సృష్టించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని చెప్పారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో దసరా ఉత్సవాల నిర్వహణలో ప్రజలు సహకరించాలని కోరారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాయపర్తి : మండలంలోని కొండాపురంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 2006–07 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనంద డోలికల్లో తేలియాడారు. నాటి ఉపాధ్యాయులు, స్నేహితులతో కలిసి ఆడిన ఆటలు, పాడిన పాటలను గుర్తు చేసుకుని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన నాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పెండ్యాల వంశీకృష్ణ, మోయినొద్దీన్, ఎద్దు రమేశ్, వెంకటేశ్ నాయక్, వినోద్‌కుమార్, హరీశ్, రాజేశ్ ఖన్నా, నవీన్, చిర్ర అనిల్, రోజ, రాణి, స్వాతి, స్రవంతి, భార్గవి, రవీందర్, బాబు రాజేంద్రప్రసాద్, శ్యామ్, జలీల్, రవి, శ్రీనాథ్‌బాబు, ఆనంద్, రామ్మూర్తి, స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

# వృత్తివిద్యతో మెరుగైన ఉపాధి అవకాశాలు

పర్వతగిరి : వృత్తివిద్యతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని మోడల్ స్కూల్, కాలేజ్ వృత్తివిద్య ఉపాధ్యాయుడు ఆకులపెల్లి ప్రశాంత్ తెలిపారు. విద్యార్థులకు 10 రోజులపాటు ఇంటర్న్‌షిప్ తలపెట్టిన క్రమంలో స్కూల్, కాలేజీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు తిరుమల ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్‌లో ఫ్లెక్సీ ప్రింటింగ్, ఫొటోషాప్‌పై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఆరుగురు విద్యార్థులను క్షేత్రస్థాయిలో చైతన్యవంతం చేసినట్టు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగం దొరకని పక్షంలో స్వయం ఉపాధి కోసం ఫ్లెక్సీ ప్రింటింగ్, ఫొటోషాప్ శిక్షణ దోహద పడుతుందని వివరించారు. స్కూల్, కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఇన్‌చార్జ్ భవానీ సహకారంతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా వృత్తివిద్యా కోర్సుల్లోనూ ఆసక్తి పెంచుకుంటే బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వృత్తివిద్య ఉపాధ్యాయులు ఆకులపల్లి ప్రశాంత్, తిరుమల ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమాని దాడి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటాకు ఘన నివాళి



నర్సంపేట : నివాళులర్పిస్తున్న నాయకులు



వర్ధన్నపేట : ఇల్లందలో..

నర్సంపేట : పట్టణంలో స్థానిక పట్టణ బట్టల వర్తక సంఘం బాధ్యులు ప్రముఖ వ్యాపార దిగ్గజంగా గుర్తింపు పొందిన రతన్ టాటాకు శుక్రవారం నివాళులు అర్పించారు. రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు కూచన రవీందర్ మాట్లాడారు. రతన్ టాటా భారతీయుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బింగి ఉపేందర్, సామల సత్యం, బాల్నె జగన్, అపరాదపు కమల్, బింగి నరేశ్, అపరాదపు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో రతన్ టాటాకు నివాళులర్పించారు. అనంతరం ఆ సమితి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎలిశాల రాజేశ్ మాట్లాడారు. భారతీయ వ్యాపార పరిశ్రమల్లో ఎనలేని సేవలు అందించి దేశ ఆర్థిక పురోగతికి చుక్కానిగా నిలిచారని కీర్తించారు. కార్యక్రమంలో నాయకులు గద్దల పూర్ణచందర్, మునుకుంట్ల సూరయ్య, ఎలిశాల ఎల్లయ్య, పరకాల బాబు, యాదగిరి, పరకాల అజయ్, కుమార్, మునుకుంట్ల సాంబయ్య, కోదాటి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### సంతాపం



నర్సంపేట : నర్సంపేటకు చెందిన గోకా నాగేందర్ శుక్రవారం మృతి చెందగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు నల్ల మనోహర్‌రెడ్డి అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడారు. నాగేందర్ లైబ్రేరియన్‌గా ఎనలేని సేవల అందించారని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఈశ్వరమూర్తి, రామారావు, వడ్లకొండ సాంబయ్యగౌడ్, కూచన శ్రీనివాసరావు, వెంకటనారాయణగౌడ్, గండి లింగయ్య, మాచర్ల ఐలుమల్లుగౌడ్, సుధాకర్‌గౌడ్, శ్రీహరిగౌడ్, వీరయ్య, జనార్దన్, కోదాటి వీరస్వామి, భూపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మోహన్, ఒంటేరు మల్లయ్య, నాడెం సాంబయ్య, కొమురయ్య, ఉత్తరయ్య, తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు పంతంగి రాకేశ్‌ను అతడి నానమ్మ ఉప్పలమ్మ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా కల్లెడ సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్‌గౌడ్ పరామర్శించారు. తొలుత ఉప్పలమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, కరిమిళ్ల దుర్గారావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పట్టాపురం వెంకటరాజు, యూత్ అధ్యక్షులు బైరి మహేష్, ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన మండల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి పరామర్శించారు. తొలుత మల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జున్నూతుల శ్రీధర్‌రెడ్డి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం



ఖానాపురం : మండలంలోని బుధరావుపేటకు చెందిన రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతడితో కలిసి 2003లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబానికి శుక్రవారం రూ.18,516 నగదు సాయం అందజేశారు. తొలుత రాజేందర్ చిత్రపటానికి అతడి స్నేహితులు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రాజేందర్ స్నేహితులు కందికొండ రాంబాబు, కోడి రాజు, ఆబోతు అశోక్‌యాదవ్, ఎద్దు కుమార్, చెన్నబోయిన సతీశ్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

### రావణాసుర వధకు ఏర్పాట్లు

గూడూరు : మండల కేంద్రంలోని రాంలీలా మైదానంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, హిందూ ఉత్సవ సమితి సంయుక్తంగా చేపట్టేది. కానీ ఈ సంవత్సరం పాలకవర్గం లేకపోవడంతో గ్రామస్తులంతా ఏకమై మొదటి నుంచి నిర్వహిస్తున్న హిందూ ఉత్సవ సమితి నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. దీంతో సమితి ప్రతినిధులు పది తలల రావణాసురుడి ప్రతిమను తయారి గ్రామానికి చెందిన పగిడిపాల దేవేందర్ అనే వ్యక్తికి బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం రాత్రి వరకు 50 అడుగుల ఎత్తులో తయారైన దశకంఠుడి ప్రతిమకు అవసరమైన రంగులు పూర్తి చేశారు. ప్రధాన రహదారిపై అలంకరించిన విద్యుద్దీపాలు పట్టణ కేంద్రానికి పండుగ శోభను తెచ్చిపెట్టాయి.

# విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి



చెన్నారావుపేట : సన్మానిస్తున్న దేవేందర్, తదితరులు



దుగ్గొండి : సంధ్యారాణిని సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శి, తదితరులు

దుగ్గొండి : ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన యువత విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని ముద్దునూరుకు చెందిన వేములపల్లి శ్వేత ఇటీవల ఉపాధ్యాయ ఉద్యోగం సాధించగా గ్రామస్తులు శుక్రవారం ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఎస్సై వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై శ్వేతను సన్మానించి మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగ సాధనకు పోటీ పడడంతోపాటు క్రమశిక్షణ అలవర్చుకుని ప్రణాళికాయుతంగా చదవాలని చెప్పారు. కార్యక్రమంలో పోతుల అజయ్, రేవూరి సురేందర్ రెడ్డి, కొంగర రవి, మొగిలి, రమేష్ పాల్గొన్నారు.

**నాచినపల్లిలో..**

మండలంలోని నాచినపల్లిలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పాదిల సంధ్యారాణి, కోట సమత, జన్ను శివకుమార్, మెడిసిన్‌లో సీటు సాధించిన పుచ్చకాయల అక్షితలను గ్రామ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర ఆనంద్, విద్యావంతుల వేదక ప్రతినిధులు రావుల దేవేందర్, తిరుపతి, పద్మారావు, గట్ల శివప్రసాద్, నూటెంకి జయ, భిక్షపతి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామం నుంచి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 8 మందితోపాటు వారి తల్లిదండ్రులను వివేకనంద కళాశాల ప్రిన్సిపాల్ మాటూరి కొమురయ్య, నేత్ర అవయవదాతల సంఘం అధ్యక్షుడు కొన్‌రెడ్డి మల్లారెడ్డి, ఊడుగుల రాజమౌళి, మాజీ సర్పంచ్ పార్వతి వెంకటేశ్వర్లు, వెంకటరాములు, గుబ్బల మహేందర్‌రెడ్డి, అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు పరికి మధూకర్, మాడుగుల కుమారస్వామి, చిలపాక స్వామి సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకుడు పులి దేవేందర్ మాట్లాడారు. కొత్తగా ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీతలకు మెమొంటోతోపాటు సర్వీస్ బుక్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేరుగు బాబు, సంగెం కుమారస్వామి, పులిశేరు భిక్షపతి, జీవన్‌రెడ్డి, బొమ్మెర కొమ్మాలు, తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండి : శ్వేతను సన్మానిస్తున్న ఎస్సై

**జాగృతి స్కూల్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో..**

చెన్నారావుపేటకు చెందిన హంస రామకృష్ణ స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించగా ఆయనను ఆయన మిత్రులు జాగృతి స్కూల్ ప్రిన్సిపాల్ ఈగ సత్యనారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కాసుల రవి, కాసుల రామ్మోహన్, రఫీ, దొంతి సతీశ్‌గౌడ్, కెంచ అశోక్, మంద రమేశ్, అశోక్‌రెడ్డి, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : రామకృష్ణను..



పర్వతగిరి : సన్మానిస్తున్న మధుసూదన్‌రెడ్డి

పర్వతగిరి : మండలంలోని బూరుగుమళ్లకు చెందిన జెల్ల శ్రీనాథ్, పున్నం నవీన్, జోలెం నాగరాజు, గోరంట్ల కిశోర్, ఓరుగంటి శ్రీకాంత్, బొమ్మనేని రవళి ఉద్యోగాలు సాధించగా వారిని రిటైర్డ్ ప్రిన్సిపాల్, లీడ్ ఇండియా–2047 అధ్యక్షుడు డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి సన్మానించి మాట్లాడారు. చారు. యువత పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తే అసాధ్యాలు సైతం సుసాధ్యం అవుతాయని చెప్పారు. సమన్వయ కర్త మహేందర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన వారిని ప్రతాప్‌రెడ్డి, శేష గిరిస్వామి, తదితరులు అభినందించారు.

### కార్యవర్గం ఎన్నిక



సతీశ్



రాము

ఖానాపురం : మండలంలోని బాలుతండా గ్రామంలో ధర్మరాయుడు యువజన సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేడి సతీశ్, ప్రధాన కార్యదర్శిగా కదిరె రాము, ఉపాధ్యక్షుడుగా రజినీకాంత్, సహాయ కార్యదర్శిగా మేడి రాకేశ్, కోశాధికారిగా మేడి వీరస్వామి, సభ్యులుగా లక్ష్మణ్, రాకేశ్, కరుణాకర్, పెండ్లి నాగరాజు, తోటకూరి రాజు, మామిడాల రాజు, శ్రీను, రామరాజు, సుమన్ ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు సతీశ్, ప్రధాన కార్యదర్శి రాము మాట్లాడారు. గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. యువతను చైతన్యవంతం చేసే దిశగా కార్యాచరణ చేపడతామని చెప్పారు.

# శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం



నాగరాజును సన్మానిస్తున్న స్వచ్ఛంద సంస్థల బాధ్యులు

నర్సంపేట : పట్టణంలోని అంగడి మైదానంలో గురువారం రాత్రి నిర్వహించిన బతుకమ్మల నిమజ్జన సమయంలో ఓ బాలుడు ప్రమాదవశాత్తు కాల్వలో పడి మునిగిపోతుండగా గమనించి కాల్వలోకి దూకి కాపాడిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం శాలువాతో సన్మానించారు. అనంతరం అభినందించారు. కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, ఏఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, ఇతర స్వచ్ఛంద సంస్థ సభ్యులు తొగరు దేవేందర్, పాలడుగుల నాగరాజు, మెడికల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రవికాంత్, మునిసిపల్ ఉద్యోగులు అశోక్‌కుమార్, నర్సింహస్వామి, సదయ్య, కాట శ్రీనివాస్, రవీందర్, బాబు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మృతి



ఓంకార్ (ఫైల్)

గీసుకొండ : మండలంలోని మొగిలిచర్లకు చెందిన ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) కూనమల్ల ఓంకార్ (46) అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఓంకార్ కొంతకాలంగా లంగ్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతుండగా ఆరోగ్య క్షీణించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్టు మృతుడి బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయం కింద అదనపు డీఆర్‌డీఓ రేణుక రూ.20 వేలు, మండల పరిషత్ కార్యాలయం నుంచి రూ.18 వేలను అందించారు. బాధిత కుటుంబాన్ని ఈజీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌రావు, ఎంపీడీఓ కృష్ణవేణి, డీఆర్‌డీఓ కార్యాలయ సూపరింటెండెంట్ పరమాత్మ, ఏఓ హరిప్రసాద్, ఏపీఓ చంద్రకాంత్, ఏపీఎం సురేశ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ కమలాకర్, ఎంపీఓ ప్రభాకర్, తదితరులు పరామర్శించారు.